

శేఖరం కళ్ళకి జానకి అప్సరసలా కన్పించడం ఆశ్చర్యపడవలసిన విషయం కాదు. జానకి అందం అలాంటిది.

జానకి ఉమాపతి భార్య. శేఖరం ఉమాపతికి ప్రాణస్నేహితుడు. ఎక్కడో దూరంగా కలకత్తాలో ఇంజనీర్‌గా పనిచేస్తున్న శేఖరం నాలుగేళ్ళ క్రితం ఉమాపతి జానకిని పెళ్ళి చేసుకున్నప్పుడు కనీసం పెళ్ళి సమయానికైనా రాలేక పోయాడు.

ఈ విషయంలో చెప్పుకోదగ్గ బాధ కూడా వుంది ఉమాపతికి. ఎందుకంటే — స్నేహితుడు చాలా దూరంలో ఉన్నాడనే విషయం అతని బాధని దూరం చేసింది.

ఇంతకాలానికి శేఖరం తన్ను చూడాలనే ఉద్దేశంతో వచ్చినందుకు, ఉమాపతి ఎంతగానో సంతోషపడి పోయాడు. స్టేషనుకు వెళ్ళి అతన్ని సాదరంగా రిసీవ్ చేసుకొని పక్కనే ఉన్న భార్యకి పరిచయం చేశాడు —"జానకీ! వీడు నా దిక్కుమాలిన ఫ్రెండ్ శేఖరం: కలకత్తాలో ఇంజనీరుగా ఉంటున్నాడు. అనివార్య కారణాల వల్ల అప్పుడు మన పెళ్ళికి రాలేక పోయాడు."

అతనికేసి చేతులు జోడిస్తూ —"నమస్తే" అంది జానకి వీణ మీటినట్లుగా.

బదులుగా తనూ నమస్కరిస్తూ, ఆమెకేసి సంభ్రమంగా చూస్తూండి పోయాడు శేఖరం. జీవితంలో అంత గొప్ప సౌందర్యాన్ని చూడటం అదే మొదటిసారి అతనికి.

## ఎ. ఎమ్. అయోధ్యా రెడ్డి

ఇల్లు చేరేంతవరకూ మాటలు మనిషి కాలేక పోయాడు శేఖరం. కళ్ళు చెదరగొట్టే జానకి అందం ఆకర్షణం అతన్ని కలవరపెట్టింది.

శేఖరం ఏ విషయాన్నీ గాఢంగా లోతుగా ఆలోచించే మనిషి కాదు. జీవితంలో ఏ ఒక్కసారైనా అలా ఆలోచించే సమస్యలంటూ ఇంతవరకూ అతని కెదురుపడలేదు. అందుకే ప్రతి దాన్ని అంత తేలిగ్గా అంచనా వేస్తాడు.

ఈ మనస్తత్వం వల్ల అతను జానకీ... ఉమాపతులను చూస్తూ రెండు వేర్వేరు కోణాల్లో పోల్చి చూడటం ప్రారంభించాడు.

'సందేహం లేదు...! పూర్తిగా పరిపూర్ణమైన లావణ్యం జానకిది. ఇంతటి సూపర్ బ్యూటీ... ఉమాపతి లాంటి వాణ్ణి ఎలా పెళ్ళాడ గలిగింది...? ఉమాపతి ఏదో మోసం చేసి ఉంటాడా...?

ఎందుకంటే — ఉమాపతి పరిచయస్తులు కూడా అసహ్యించుకునేటంత అంద వికారంగా ఉంటాడు. అతను కాలేజీలో చదివే రోజుల్లో ఒకసారి మశూచి పోసి అతి కష్టం మీద చావునుండి తప్పించుక గలిగినా, మొహం మీద అవి ఏర్పరచిన మచ్చలవంటి గుర్తుల నుండి మాత్రం తప్పించుకో లేకపోయాడు.

ఇదే కాకుండా ఉమాపతి మరోసారి విధి కాటు తిన్నాడు—అది యాక్సిడెంట్ రూపంలో.

వాణిజ్య ప్రకటనలకు

ఆంధ్రప్రభ

ఉత్తమ సాధనం

పాస్ కండి

పోస్టల్ కోచింగు ద్వారా

8వ తరగతి పాసైనవారు ఇంటర్ ఫైనల్ 1980 పరీక్షలకు అర్హులు. 1976 లో S.S.C. లేదా 1977 లో Inter పాసైనవారు B.A|B.Com., Final 1980 పరీక్షలకు అర్హులు. డిగ్రీ పాసైనవారు B.Ed|M.A. Final 1980 పరీక్షలకు అర్హులు. ప్రవేశములకు ఆఖరు తేదీ 30—7—79. ప్రతి ప్రాస్పెక్టస్‌కు రూ. 5/— M.O. చేయండి.

USHA EVENING COLLEGE (Regd.)
Opp: Andhra Bank,
Bakaram Road, Musheerabad,
HYDERABAD-48.
(H.O.: T. Nagar, MADRAS-17)

ఉచితం! ఉచితం!!

తెల్లమచ్చలు

మా చికిత్స ప్రారంభించగానే మచ్చల రంగులో మార్పు వస్తుంది. పరీక్షించి, మా మందు ఎంత పని చేస్తుందో చూడండి. రోగ వివరాలు వ్రాసి ఉచితంగా ఒక ప్యాకెట్ మందు పొందండి.

LALIT AYURVEDIC
PHARMACY (AW)
P.O KATRI SARAI (GAYA)




ఒకరోజు సాయంత్రం —

తన స్కూటరు ఉమాపతి డ్రైవ్ చేస్తున్నాడు. తను వెనకాల కూర్చున్నాడు. అంతకు ముందు రోజులుగా ఉమాపతికి తను స్కూటర్ డ్రైవింగ్ నేర్పిస్తున్నాడు.

వెనకాల కూర్చున్న తానేవో కబుర్లు చెప్తుంటే ఉమాపతి వింటూ హుషారుగా డ్రైవ్ చేస్తున్నాడు. అలా ఎంతసేపో జరుగలేదు. స్కూటర్ వెళ్ళి ఎదురుగా రిక్షాను గుద్దేసింది. తనూ, రిక్షావాడూ ఎగిరి దూరంగా పడ్డారు, కాని, ఉమాపతి స్పృహలేని స్థితిలో స్కూటర్‌కీ, రిక్షాకీ మధ్యలో ఇరుక్కుపోయాడు.

ఆ యాక్సిడెంట్‌లో పురుషత్వాన్ని గోల్పోయే చోట దెబ్బ తగిలింది ఉమాపతికి. డాక్టర్ ఆ నిజాన్ని చెబుతుంటే, చేష్టలు దక్కిపోయారు తామిద్దరూ.

ఆ తరవాత ఉమాపతి ఎందరో డాక్టర్లని కన్సల్ట్ చేశాడు కాని ప్రయోజనం లేకపోయింది. అతని జబ్బుకింక నివారించే అవకాశం లేదని తేలిపోయింది. అప్పుడే తనకు ఇంజనీరుగా కలకత్తాలో ఉద్యోగం వచ్చింది. తను బయల్దేరిపోతూ... ఉమాపతికి ఎన్నో విధాల ధైర్యం చెప్పాడు. కలకత్తా వచ్చాక కూడా ఉమాపతికి తను వ్రాసిన ప్రతి లెటర్లోనూ ఏదో విధంగా లైఫు అంటే ఇష్టం జనింప జేసే వాక్యాలు వ్రాశాడు.

అలా కొంతకాలానికి ఉమాపతి మామూలు మనిషయ్యాడు. అయితే — నాలుగేళ్ళ క్రితం అతని పెళ్ళికి ఆహ్వానిస్తూ ఉమాపతి శుభలేఖ పంపినప్పుడు మాత్రం తను చెప్పలేనంతగా ఆశ్చర్యపోయాడు.

ఉమాపతికి పెళ్ళి...!

ఎలా కుదిరింది...? ఇదెలా సాధ్యపడుతుంది...

తనకున్న బలహీనతని దాచి పెట్టి, అతను పెళ్ళికి సిద్ధపడడనీ... తనలా ఒక అమ్మాయి జీవితం చీకటి చేయడనీ తనకు గట్టి నమ్మకముంది. మరైతే... పెళ్ళి ఎలా జరుగుతోంది..?

ఎటూ తేల్చుకోలేక పోయాడప్పుడు తను. కొన్ని పనుల ఒత్తిడి కారణంగా తానా పెళ్ళికి అటెండ్ కాలేకపోయాడు.

ఏమైనా... ఉమాపతికి పెళ్ళి కావటమే పెద్ద పజిల్ అనుకొంటే, అతని భార్య ఇలాంటి రూపసి కావటం...???

తానేదో పెద్ద సమస్యలో చిక్కుకున్నట్లుగా ఫీలయ్యాడు శేఖరం. అతను హైదరాబాద్ వచ్చి అప్పటికే నాలుగు రోజులు గడిచి పోయాయి. అయిదో రోజున మధ్యాహ్నం పన్నెండు గంటలప్పుడు.... శేఖరం ఒక్కడే కూర్చొని భోజనం చేస్తున్నాడు. డైనింగ్ టేబుల్ మీద అంత క్రితమే వంటమనిషి ఎరేంజి చేసిన హాట్‌ప్లేట్లోంచి వేడివేడి పదార్థాలను జానకి స్వయంగా వడ్డిస్తోంది.

అరగంట క్రితం, ఉమాపతికి వాళ్ళ ఆఫీసరు దగ్గర్నుంచి ఫోనొచ్చింది, అర్జంటుగా రమ్మనమని.

అతను బయల్దేరిపోతూ...'భోజనం తాను వచ్చాక చేస్తాననీ... శేఖరాన్ని అంతదాకా తనకోసం ఉండొద్దనీ' చెప్పి మరీ పోయాడు. గడిచిన నాలుగు రోజులూ శేఖరాన్ని హైదరాబాద్ అంతా తిప్పాడు ఉమాపతి. ఎక్కడికి వెళ్ళినా స్నేహితులిద్దరితో పాటు జానకి కూడా వచ్చింది.

ఉమాపతి, గతంలో కన్నా ఇప్పుడు ఎంతో హుషారుగా కన్పించాడు శేఖరానికి. కాని, అదంతా తనముందు ప్రదర్శించడానికి తెచ్చి పెట్టుకున్నది తప్ప నిజం కాదని తలపోశాడతడు.

ఆ నాలుగు రోజులూ శేఖరం కావాలనే జానకితో చనువుగా ఉన్నాడు. అతను అదే పనిగా చేసిన ప్రయత్నం వల్ల... జానకి తన గంభీరత ముసుగులోంచి కొద్దిగా వెలుపలకొచ్చింది. ఇప్పుడామె శేఖరంతో మరీ ముక్తసరిగా కాకుండా ఫ్రీగానే మాట్లాడ గల్గుతోంది.

డైనింగ్ హాల్లో ఒంటరిగా దొరికిన ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకొని, ఆమె నుండి కొన్ని వివరాలు రాబట్టాలనుకొన్నాడు శేఖరం. ఉమాపతి తన బలహీనత దాచి జానకిని పెళ్ళి చేసుకొని ఉంటాడనే అనుమానం అతన్ని పట్టి పీడిస్తోంది.

అంతేకాకుండా — జానకి అందం అడవిగాచిన వెన్నెల అయ్యిందని అతని భావన. జానకి మనసులో భర్త మీద ఏ కోశానా అభిమానం లేదని కూడా అనుకొన్నాడతను. దానికి నిదర్శనం — తనొచ్చిన ఈ నాలుగు రోజుల్లో ఉమాపతితో ఆమె చాలా తక్కువగా మాట్లాడటమే.

'భర్తలో ఉన్న బలహీనత ఏమిటో... మొదటి రాత్రే ఆమెకు తెలిసిపోయుంటుంది. ఇది దాచాలన్నా దాగే రహస్యం కాదుగా...! అందుకే ఏ సుఖాలకూ నోచుకోని ఆమెలో అవ్యక్తంగా దాగొని ఉన్న ఆవేదనంతా వెలికి తియ్యాలి—'

"జానకి గారూ!" — అని పిల్చాడు మెల్లగా సంభాషణ ప్రారంభిస్తూ. పక్కనే నెయ్యి వడ్డిస్తున్న జానకి... ఈ పిలుపుకి కొద్దిగా తత్తరపడి తలెత్తి అతని మొహంలోకి చూసింది.

"ఏమీ అనుకోకపోతే మిమ్మల్ని కొన్ని ప్రశ్నలడుగా లనుకొంటున్నాను. సమాధానాలు చెబుతారా...?"

ఒక్క క్షణం పాటు సాలోచనగా ఉండిపోయింది జానకి. క్షణం తరవాత "ఏమిటో అడగండి ...చెబుతాను" అంది నిబ్బరంగా.

"మా ఉమాపతితో మీకెట్లా పరిచయం...?"

"అంటే...?"

"అంటే... నా ఉద్దేశం పెళ్ళికి ముందు పూర్వ పరిచయం లాంటిదుందాని?"

జానకి వెంటనే జవాబు చెప్పలేదు. అన్నంలో కూర కలుపుకొని ముద్ద నోట్లో పెట్టుకున్నాడు శేఖరం. రెండు క్షణాలు పోయాక తిరిగి అదే ప్రశ్న వేశాడు :

"చెప్పండి — ఉమాపతి మీకెలా తెలుసు...?"

"ఆయన రక్షించారు నన్ను."

"రక్షించాడా??"

'అవును! ఆత్మహత్యకి పాల్పడి పిచ్చిగా సముద్రంలోకి ఉరికాను. ఆ సమయంలో ఆయన బీచిలోనే ఉన్నారు —"

నోట్లో పెట్టుకోబోతున్న ముద్ద శేఖరం చేతిలో

అట్లాగే నిల్చిపోయింది : — "ఏమిటీ! ఉమాపతి మిమ్మల్ని సముద్రంలోంచి రక్షించాడా..?"

"ప్రాణకే రక్షించటం కాదు. నాకు తిరిగి జీవించాలనే ఆశ కల్గించారు. తరవాత ఆయనే నన్ను పెళ్ళి చేసుకున్నారు..."

"మీరు ఆత్మహత్య కెందుకు ప్రయత్నించారు...?"

"కొన్ని బలీయమైన కారణాల వల్ల..."

"ఏమిటవి...?"

ఈ ప్రశ్నకి జానకి బదులివ్వలేదు. శేఖరానికి మొహం పడ్డించే మౌనంతో మవునంగా ఉండిపోయింది.

ఆమె జవాబు కొరకు కొద్దిసేపు నిరీక్షించి..., అదామెకు ఇష్టం లేదని గ్రహించాడు. అందుకని మరో ప్రశ్న వేశాడు.

—"మిమ్మల్ని రక్షించాడన్న కృతజ్ఞత వల్ల మీరతన్ని పెళ్ళిచేసుకోవేందుకు అంగీకరించారు అవును కదా...?"

"కృతజ్ఞత కాదు — ఇష్టం వల్లనే..."

ఈ మాట జానకి మనస్ఫూర్తిగా అన్నదని నమ్మాలనిపించలేదు శేఖరానికి. ఈలోగా అతని భోజనం పూర్తయింది. ఇంకేమీ ప్రశ్నించకుండా లేచాడు. చేతులు కడుక్కొని, టవల్‌తో తుడుచుకొంటూ... హాలో ఆసీనుడయ్యాడు.

జానకి అతనికి వక్కపొడి అందించింది. ఆమె కళ్ళలోకి సూటిగా చూశాడు శేఖరం. తడబాటుగా చూపుల్ని దించుకొంది. ఆ కళ్ళలో ఏదో బేలతనం కనిపించి అతనికి. ఆమె అలా చూస్తుంటే, అతనికి [illegible]గా జాలి కలగసాగింది.

చాలా లేతగా ఉంది జానకి ముఖం. విశాలంగా ఉన్నాయి కళ్ళు. చెంపలు మెరుస్తూ... పసిడి రంగులో ఉన్నాయి—పసి పిల్లాడి పెదాల స్పర్శకి కందిపోతాయేమో నన్నట్లు.

దేవతల్ని సైతం ధిక్కరించేంత అందంతో ఆమె నిండుగానే ఉన్నా — చెట్టునుండి రాలి మట్టిలో పడిపోయిన పూవులా... ఏదో వెలితిగా అని పించ సాగింది.

అంతలో... బయటున్నుంచి హడావిడిగా వచ్చాడు ఉమాపతి. వస్తూనే అంత న్నాడు. "సారీ శేఖర్! అనుకోకుండా బాస్‌తో కలిసి బెంగుళూరు టూరు పడింది. ఇప్పుడే వెళ్ళిపోవాలి. ఎల్లుండి సాయంత్రానికి [illegible]—"


ఉమాపతికి టూర్ పడటం... శేఖరం మనసు కెంతో రిలీఫు నిచ్చింది. "ఇక్కడ నే నొంటరిగా.. ఎలా తోస్తుందిరా..? బోర్‌తో సఫరవనూ...?" లోపల హాయి ఫీలవుతున్నా పైకి అతను వెళ్ళటం ఇష్టం లేనట్లుగా అన్నాడు.

"ఒంటరిగా ఎందుకుంటావురా జానకి లేదా... ఈ రెండు రోజులూ నీకు కంపెనీ ఇస్తుందావిడ—"

"సరే... నీ ఇష్టం..."

"మరి ఉంటా నీరసపడి పోకురా శేఖర్! ఎల్లుండి సాయంత్రానికి నేను తిన్నగా వచ్చేస్తాను—" అంటూ ఆమె లోపలకు పోయాడు ఉమాపతి.

శేఖరం అట్లాగే సోఫాలో కూర్చున్నాడు.



అతని మనసు అవ్యక్తంగా ఆనందంతో పొంగిపోయింది. లోపల ఉమాపతి భోంచేస్తూ... జానకితో ఏదో మాట్లాడుతున్నాడు ఆ మాట లేవీ స్పష్టంగా వినిపించటం లేదు.

ఏం చెప్తుంటాడు. జానకితో...? బహుశా తను లేని ఈ రెండు రోజులూ స్నేహితునికి ఎలా కంపెనీ ఇవ్వాలో, ఎలా మనసులు కోవాలో వివరిస్తున్నా డేమో. అలాగే... ఎలా మనసులుక గూడదో కూడా రిస్ట్రిక్షన్ ఇస్తుండవచ్చు...

కన్నింగ్ ఫెలో... తనో తెలకాని వాడైనా... పెళ్ళానికి హద్దులు గీస్తున్నాడు కాబోలు—' మనసు లోనే ఉమాపతిని తిట్టుకొన్నాడు శేఖరం.

* * *

మరో అరగంట తరవాత ఉమాపతి వెళ్ళిపోయాడు — ఆ మధ్యాహ్నమంతా జానకీ, శేఖరమూ కాలక్షేపానికి క్యారమ్స్ ఆడుతూ కూర్చున్నారు.

ఆ తరవాత మొదటి ఆట సినిమాకెళ్ళారు. అంద మైన జానకితో కలిసి సినిమాకి వెళ్ళటం ఏదో స్వర్గంలో విహరించినట్లుంది శేఖరానికి.

అది ఇంగ్లీష్ సినిమా. పక్కన అలా జానకితో ఆ సినిమా చూసి బాగా కదిలిపోయాడు శేఖరం. ఎందుకంటే... చాలా శృంగార భరితమైన సినిమా అది.

రాత్రి హోటల్లోనే భోంచేసి, పదిన్నర దాటాక ఇంటికి తిరిగొచ్చారు. తన పడక చేరిన శేఖరాని కెంతకూ నిద్రపట్టలేదు. అశాంతిగా పక్క మీద అటూ ఇటూ దొర్లాడు. అతని తనువూ...మనసూ జానకి కోసం తపించిపోసాగినయ్.

'ఇంత మంచి అవకాశం మళ్ళీ దొరుకుతుందా? జానకిని స్వంతం చేసుకుంటే...?? అప్సరస లాంటి జానకితో పొందు... ఎంత తీయని అనుభూతి... జీవితాంతం గుర్తుండి పోదూ...? అందులోనూ... అనవరంటి బ్రహ్మచారికి...

'జానకి తొందర గానే లొంగి పోతుందేమో... ఎంతోకాలంగా శారీరక సుఖాలకి కరువు పడి ఉంటుంది. పాపం... ఈ ఉమాపతితో ఏం [illegible] పడోస్తుందామె...! సంసార సుఖం అటుంచి, కనీస భర్తను చూసుకొనైనా సంతృప్తి పడలేదు. ఉమాపతి అనాకారి రూపాన్ని ఎవరు మాత్రం భరించ గలరు...?

మరి తాను...?

తనకేం తక్కువ...? ఇంకా పెళ్ళికాలేదు. ఎర్రగా అందంగా ఉంటాడు. ఆడాళ్ళని ఆకర్షించే పర్సనాలిటీ పుష్కలంగా ఉంది తనకి —'

చిన్నగా తలుపుత ట్టాడు. జానకి ఇంకా మేలుకొనే ఉన్నట్లుంది. "ఎవరదీ...?" అంది చిన్నగా.

"నేను శేఖరాన్ని..."

"శేఖరంగారా... ఈ సమయంలో..." ఆ తరవాతి మాట పూర్తి చెయ్యలేదు. సంకోచించకుండా తలుపు తెరిచింది.

"నిద్ర రావటం లేదు. అందుకని కాస్సేపు కబుర్లు చెప్పుకుంటే..."

జానకి నవ్వింది : — "రండి... కూర్చోండి"

శేఖరం కూర్చున్నాడు.

జానకి తెల్లచీరలో ఉంది. సినిమాకు వెళ్ళినప్పుడు తలలో పెట్టుకున్న మల్లెపూలు ఇంకా అట్లాగే ఉన్నాయి.

కిటికీలోంచి చల్లనిగాలి తెరలు తెరలుగా లోపలి కొస్తోంది. పైన ట్యూబులైటు... పాలరాతి వెన్నెల్లా వెలుగుతోంది. ఎదురుగా... మాంచం మీద, చెతిలో పుస్తకంతో ఉంది జానకి.

శేఖరం ఆమె కేసే తదేకంగా చూస్తూ ప్రశ్నించాడు.

"—నా పైన మీ అభిప్రాయ మేమిటి జానకీ."

ఉలిక్కి పడిందామె — "ఏ మన్నారండీ...?"

"నే నంటే మీకు కెలాంటి అభిప్రాయ ముంది...??"

మందహాసం చేసింది జానకి. తెల్లని ఆమె పలు వరుస ట్యూబులైటు వెలుగులో తళుక్కున మెరిసింది.

—"అదేమిటి...? అలా అడిగారు...?"

"చెప్పండి... జానకీ."

బిడియంగా కంటిరెప్పలు టపటప లాడించింది జానకి. పెదవి విప్పి బదులు చెప్పలేకపోయింది. తలవంచుకొని, పుస్తకం పేజీలు తిప్పసాగింది.

చెప్పడానికి సిగ్గు పడ్తోందని అర్థం చేసుకున్నాడు శేఖరం. అతనిలో చొరవ పెరిగింది.

—"ఏమైనా ఉమాపతిని పెళ్ళాడి చాలా పొరపాటు చేశావు జానకీ! అతనితో సుఖపడుతున్నావా... నువ్వు...?" అని ప్రశ్నించాడు విషయంలోకి దిగుతూ.

"ఎందుకొచ్చింది మీకా అనుమానం... నాకేం? నేను సుఖంగా.. ఆనందంగా ఉన్నాను. ఆయ చాలా సహృదయులు..."

తలఎత్తిన జానకిని చూస్తూ నవ్వాడు శేఖరం: "ఆత్మవంచన చేసుకోకు జానకీ! భార్యగా ఒక స్త్రీ సుఖపడటానికి... భర్త ఒక్క సహృదయుడైతే చాలదు. ఉమాపతి మంచివాడు కావచ్చు. కాని అతని కున్న లోపమేమిటో నాకు తెలుసు అన్‌కర్స్..! ఈ పాటికది నీకూ తెలిసి పోయుంటుంది. ప్రతి మనిషికీ జీవితంలో సమస్యలనేకం ఎదురవుతూనే ఉంటాయి జానకీ! అంతమాత్రాన వాటికి ఎదురు నిల్చి పోరాడాలిగాని, ఇలా పిరికిగా... అసహాయంగా అడ్జెస్టై అయిపోతారా? నాకు తెలుసు — మనసులో ఉన్నమాట నువ్వు చెప్పటం లేదు గాని, ఉమాపతి నీకెంత మాత్రమూ తగిన భర్త కాడు—"

"క్షమించండి! మీ అంతర మేమిటో అర్థం కాలేదు. నాకు మీరనుకుంటున్నట్లు నా భర్తలో ఏ లోపమూ లేదు. ఆయన మీ బాల్య స్నేహితుడు. అతన్ని గురించి తెలుసుకుండీ... ఇలా మాట్లాడటం..."

"...నచ్చలేదంటావు అవునా జానకీ! కాని నేను చెప్పింది నిజం. ఉమాపతి నిన్ను నిజంగానే మోసం చేశాడు—"


"లేదు! ఆయన మోసగాడు కాదు. ఆయన్ని గురించి నాకంతా తెలుసు. మనస్ఫూర్తిగా ఇష్టపడే నేనీ పెళ్ళి చేసుకున్నాను."

"కాదు జానకీ! వాడు మోసగాడు. అసమర్థుడు... అనాకారి..."

"శేఖరం గారూ!' — తీవ్ర స్వరంతో అరిచింది జానకి. ఆమె చేతిలో పుస్తకం జారి కింద పడింది.

'ఆయన్ని గురించి అసభ్యంగా మాట్లాడితే నేను సహించను —' అంటూ వంగి పుస్తకం అందుకోబోయింది. అలా వంగటంతో పమిట కిందకుజారింది. ఉన్నతమైన ఆమె వక్షసంపద.. ఎదురుగా శేఖరం కళ్ళకి మిరమిట్లు గొలిపింది.

అతన్లో కోరిక బుసలు కొడుతూ పైకెగసింది చటుక్కున లేచి నిలబడ్డాడు. —"జానకీ! నీ అంతరంగంలోని ఆవేదన చెప్పి నువ్వు చెప్పడానికి అనవసర ప్రయాసపడకు. ఉమాపతి నీకేమో అరతల నా పొదించి, వాడి చేతకాని తనాన్ని దాచిపెట్టాడు. దరిమిలా నీ వయసు అడవి గాచిన వెన్నెల రా... నన్ను చేరు నీ అందాన్ని సార్థక పర్చుకో. ఆ చేతగాని వాడిప్పుడు లేడు—"




రెండడుగులు ఆమె ముందు కేశాడు.

జానకి తన్ను తాను సరుకొని, ఒక్క ఉదుటున లేచి నిలబడింది.

అతని కేసి తీవ్రంగా చూస్తూ అన్నది — "మిస్టర్ శేఖరం! మీరేం మాట్లాడుతున్నారో తెలుస్తూందా...? నేను మీ స్నేహితుని భార్యనన్న సంగతి మర్చిపోయారా...? మీకు సోదరి లాంటి దాన్ని అంత సంస్కార హీనంగా మాట్లాడకండి, అసహ్యంగా ఉంటుంది —"

పకపక నవ్వాడు శేఖరం. ఆమెను అంత దగ్గరగా చూస్తుంటే అతన్లో కోరిక అంతకంతకూ పెరిగి పోతోంది.

"మూర్ఖంగా ప్రవర్తించకు జానకీ! నేనింకా బ్రహ్మచారిని. ఒక బ్రహ్మచారి మొదటిసారి అందించే సుఖమెలా ఉంటుందో నీకు తెలీదు. ఆ అనుభూతి నీ జీవితకాలం గుర్తుంటుంది. నా మాట విని లొంగిపో. అవసరమైతే నిన్ను పెళ్ళి చేసుకుంటాను."

చటుక్కున రెండు చేతులూ చాచి, జానకిని తన మీదకు లాక్కున్నాడు శేఖరం.

"దుర్మార్గుడా... వదులు ఛీ! ప్రాణ స్నేహితుని భార్యనన్న ఇంగిత జ్ఞానమైనా లేదు నీకు. నీకు కంపెనీ ఇమ్మని ఆయన చెప్పి వెళ్ళడటం వల్లగాని లేకపోతే నీ లాంటి నీచుడి నీడనన్నా తొక్కి ఉండక పోదును. ఛీ...! నువు మనిషివి కాదు—పశువ్వి." గింజుకుంది జానకి.

శేఖరం గట్టిగా ఒక చేతిని ఆమె నడుమ్ని చుట్టూ చుట్టి, మరో చేత్తో తలుపు గడియ వేశాడు.

ఎర్రబడిన అతని కళ్ళు... చేతల్లో ఆవేశంతో కూడిన పిచ్చి బలం... జానకి అతని స్థితి చూసి భయపడింది. ఆమెంత గింజుకున్నా... శేఖరం పట్టు కొంచెం కూడా విడువలేదు. జానకి లాభం లేదని బిగ్గరగా కేకలు వేయసాగింది.

శేఖరం మళ్ళీ నవ్వాడు బిగ్గరగా: "అరువ్! బాగా అరువ్...! మంచి మాటలతో చెబితే విన్నావా...? గుట్టు చప్పుడు కాకుండా సింపుల్‌గా జరిగిపోయే పనిని, ఇలా బలవంతపు స్టేజికి తీసుకొచ్చావ్ నువ్వెంత అరిచినా నిన్నెవరూ రక్షించరు. మర్యాదగా లొంగిపో..."

అతనామెను మంచం కేసి లాగాడు. జానకి ఇంకా బిగ్గరగా ఆర్తనాదం చేస్తూ అతని కౌగిలి విడిపించుకోడానికి ప్రయత్నిస్తూనే ఉంది.

ఇంతలో... బయట గది తలుపులు విరిగిపోయేంతగా చప్పుడైంది. "ఎవరు...?" విసుగ్గా అరిచాడు శేఖరం.

"తీయ్ తలుపులు... నేను ఉమాపతిని—"

"మైగాడ్...! ఉమాపతి...! టూర్ వెళ్ళిన వాడు ఇంత త్వరగా ఎలా వచ్చాడు...? అందులో ఇంతరాత్రి..."

అప్రయత్నంగా జానకిని విడిచిపెట్టాడు

డా. పి.వి.కె. రావ్, B.A



సెక్స్ స్పెషలిస్ట్
(వైద్య విద్యాక-వైద్యాచార్య)
వివాహము చూరంగా వేయ నవసరము లేదు మరల్పన మలవలన కలిగిన నరముల బలహీనత, సుఖవ్యాధులకు ఆయుర్వేద చికిత్స, పోస్టు ద్వారా కూడ చికిత్స కలదు ...

రావూస్ క్లినిక్,
టి.ఆ.రోడ్, తెనాలి. ఫోన్: 700.

SUVARNA

రేడియో సర్వీసింగ్

రేడియో-టివి లెక్చరర్ నుంచి పోస్టు ద్వారా నేర్చుకొనండి. 50పై. స్టాంపు పంపుచు దిగువ అడ్రసుకు వ్రాయండి:

T. S. RAJA RAO
46-Champa Galli, 4th Floor,
BOMBAY-400 002.

దేవి పిల్స్ REGD.

వాడండి ముఖ్యంగా అలస్యమైన, శ్రమముగాకాక పోయిన, బాధతోకూడిన, లేక ఆగిపోయినబహిష్టుకు

ఏస్త్రీలకైనను ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగింపదు

SEALED PACKING 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS

Mfrs: SEENU & CO., MADRAS-21

ఇంకా పొడుగు ఎదగండి
2" — 8"



నూతన శాస్త్ర పద్ధతులలో వ్యాయామములతో ఎక్కువ పొడుగు కండి. ఆరోగ్యవంతులు అవండి. స్త్రీ పురుషులకు ఎల్ల రకా అనువైనది. ఇది ఇంటి కోర్సు, లేక పుస్తకం సూచి కటి ఏంతమాత్రం లేదు. వివర ములకు హిందీలోగాని తెలుగులోగాని ఉచితం.

New C.T. Hospital (CAP)
Azad Market, Delhi.


శేఖరం. ఒక్క పరుగులో వెళ్ళి గడియ తీసింది జానకి. తలుపులు తెరుచుకున్నాయి.

ఎదురుగా గుమ్మం పొడవునా ఉమాపతి నిలబడి ఉన్నాడు.

చటుక్కున అతని హృదయం మీద వాలి, బావురుమంది జానకి. ఆమె అంత ప్రేమగా నిమురుతూ మౌనంగా ఉండిపోయాడు ఉమాపతి.

శేఖరం తలవంచుకొని ఆ గదిని దాటాడు. పెదవి విప్పి ఒక్క మాట కూడా అనలేదు ఉమాపతి.

* * *

రైలు వేగంగా ముందుకి దూసుకుపోతోంది—

కిటికీ పక్కన కూర్చున్న శేఖరం మనసులో రాత్రి జరిగిపోయిన సంఘటనే పదేపదే మెదులుతోంది.

—జానకి అందానికి లొంగిపోయి, ఎంత సాహసం చేశాడు తను...? శారీరక సుఖాలకు కరువు వాచి ఉన్న జానకి తనకు తొందరగానే లొంగిపోతుందని భావించాడు కాని జరిగింది వేరు.

ఎంత గొప్ప ఇల్లాలు జానకి! భర్తతో చిన్న మొత్తు సంబంధం లేకున్నా ... ఎంత నీతిగా ప్రవర్తించింది? అలాంటి స్త్రీనా తాను చెరచబోయింది. అంత రాక్షసుడై పోయాడా తను? సమయానికి ఉమాపతి గనుక రాకపోతే? తనావేశం పైశాచికంగా అనుభవించి ... ఓ గాడ్!!"

—శేఖరం నుదుట చెమటలు పట్టాయి. జేబులోంచి కర్చీఫ్ తీసి తుడుచుకున్నాడు. కర్చీఫ్‌తోపాటు ఒక కవరు కింద పడింది. అందుకొని ఆత్రంగా విప్పాడు.

"శేఖర్ ...!

తెల్లవారకముందే... నాతో చెప్పకుండానే వెళ్ళిపోతావని తెలుసు నాకు. నీతో కొన్ని యథార్థాలు చెప్పాలి. అందుకే ఈ ఉత్తరం రాసి జేబులో ఉంచుతున్నాను.

నా భార్య జానకి, మొదటి చూపులోనే నిన్ను ఆకర్షించిందన్న యథార్థం నాకు తెలుసు. ఇందులో అసహజమెంత మాత్రం లేదు. ఎందుకంటే జానకి అందం అలాంటిది.

అయితే— ప్రాణ స్నేహితుడి అర్ధాంగిగా జానకిని పొందే ప్రయత్నం చేయవనుకొన్నాను. అందుకే నిన్ను ఒంటరిగా ఇంట్లో ఉంచి కూడా నేను టూర్ వెళ్ళడానికి సిద్ధపడ్డాను.

స్వభావంగా జానకి చాలా రిజర్వుడ్. కొత్త వాళ్ళ ముందు అసలు మాట్లాడదు. అందుకే వెళ్ళేటప్పుడు నేను లేని రెండ్రోజులూ నీకు కంపెనీ ఇవ్వమని చెప్పి వెళ్ళా నామెతో.

అనుకోకుండా నా ప్రయాణం క్యాన్సిలైంది. బాస్ ఒక్కరే వెళ్ళారు బెంగుళూరు. ఆయన్ని పంపించి రావటం వల్ల... వెంటనే ఇంటికి రావడం పడలేదు.

మీరు ఫస్టు షోకి వెళతారని తెలుసు నాకు. అందుకే అలా క్లబ్ కెళ్ళి, పదకొండు ప్రాంతంలో ఇంటికొచ్చాను. నీ గదిలోకి తొంగిచూస్తే నువ్వు లేవు. మెట్లెక్కి పైకొచ్చాను. పైన... ఆ సంఘటన...!!

నేను సంసార సుఖానికి పనికి రానన్న సంగతి నీకు తెలుసు కదా శేఖర్...! బహుశా ఈ నిజమే నీకు... జానకిని పొందాలనే ప్రేరణ కలగజేసిం దనుకుంటా —

నీ ఉద్దేశంలో జానకి నన్ను పెళ్ళి చేసుకొని అన్యాయమై పోయిందనే కదూ...? అయితే ఒక్క యథార్థం నీకు తెలియ పర్చాల్సి ఉంది.

నిజానికి నేనూ, జానకీ ఇరువురం శాపగ్రస్తులమే. జానకి ఒకర్ని నమ్మి మోసపోయింది. సర్వస్వమూ అతడికి అర్పించుకొంది. ఫలితంగా పెళ్ళికి ముందే తల్లి అయ్యే ప్రమాదంలో పడింది. ఈ సొసైటీ వెలివేసే మనిషిగా బతకటం ఇష్టం లేక ఆత్మహత్యకు పాల్పడితే... ఆమెను నేను రక్షించాను.

జానకి పతిత. సంఘంలో ఎలాంటి చోటూ లేని అభాగ్యురాలు. జీవితంలోనే కాకుండా, అసలు బ్రతుకు మీదే ఎలాంటి మమకారమూ లేని ఆమె, కొంచెం లేటుగా ... జీవితం మీద ఎంత కష్ట మున్నాపొందే అర్హత లేని వికలజీవినైన నాతో కలిసి బతకడానికి ఒప్పుకుంది.

అలా దెబ్బతిన్న పక్షులమైన మేము... ఒక గూటిలో ఉండటానికి నిర్ణయించుకొన్నాం.

నా శారీరక బలహీనత ఆమెకు తెలుసు. ఇది దాచి పెట్టి, నే నామెను మోసం చేయలేదు. ఇరువురం... ఐహిక సుఖాలకు అతీతంగా కాపురం చెయ్యగలం, అన్న నమ్మకంతోనే ఒకటయ్యాం.

మా పెళ్ళయ్యాకే జానకి బాబుని కన్నది. ఆ బాబు పరాయివారి రక్తం అనే సంగతి తెలుసు నాకు. అయినా ఫర్వాలేదు— ప్రస్తుతం బాబు కాన్వెంట్‌లో ఉన్నాడు. నా తరవాత, నా ఆస్తికి వాడే వారసుడవుతాడు.

జానకి నా జీవితానికి వెలుగు. ఆమె కూడా మన స్ఫూర్తిగా నన్ను ప్రేమిస్తోందని తెలుసు నాకు. ఇది నేను చెప్పటం కాకుండా, జానకి ద్వారానే తెలియటంతో... మా అన్యోన్యత మీద నీకున్నతేలిక భావం తొలగి పోయిందనే భావిస్తాను.

ఆఖరుగా ఒక్కమాట!

శారీరకమైన అనుభవాలు లేనంత మాత్రాన మా అనుబంధం కేవలం ఒడంబడికే కాదేమో శేఖర్! మా మధ్య అనురాగం కూడా ఉంది.

ఉంటాను.

—ఉమాపతి." ★

## డెమోక్రసీ

నసామవాన దృక్పథం మన పిల్లల విషయంలోనే మొదటగా అమలు పరచాం.

—బీచర్ స్టోవే

పిల్లలు పిల్లలు కాదు. రేపటి పౌరులని అనుక్షణం మరచిపోకూడదు

బిడ్డ భవిష్యత్తు తల్లి చేతుల్లో ఉంది.

—బోనపార్టే